
# మేకింగ్ ఏఐ.. వర్క్ ఫర్ ఎవ్రీవన్




కరెంట్ అఫైర్స్

### తరంగ్ శక్తి

- భారత అతిపెద్ద బహుపాక్షిక వైమానిక షో రెండో దశ (తరంగ్ శక్తి-2) రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 14 వరకు నిర్వహిస్తున్నారు.
- ఆస్ట్రేలియాకు చెందిన ఎఫ్-18, బంగ్లాదేశ్‌కు చెందిన సీ-130, గ్రీస్‌కు చెందిన ఎఫ్-16, అమెరికాకు చెందిన ఏ-10, ఎఫ్-16 విమానాలు తమ సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నాయి.
- భారత్ తరఫున LCA తేజస్, Su-30 MKI, రాఫెల్‌తో సహా అధునాతన సైనిక శ్రేణిని ప్రదర్శిస్తుంది. భారత వైమానిక దళం సుఖోయ్, మిరాజ్, జాగ్వార్, మిగ్-29, ప్రచండ్, రుద్ర, ALH ధ్రువ్, C-130, IL-78, AWACSలతో ప్రదర్శన ఇస్తుంది.
- 'తరంగ్ శక్తి 2' అనేది భారతదేశంలో జరిగే సైనిక విన్యాసాల్లో గ్రీస్ మొదటి భాగస్వామ్యమైంది.
- 18 కంటే ఎక్కువ దేశాలు, 67 యుద్ధ విమానాలు పాల్గొంటున్నాయి.

### ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తిలో అగ్రస్థానం

- ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో ప్రథమస్థానంలో ఉందని బ్రిటన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లీడ్స్ పరిశోధకుల అధ్యయనం పేర్కొంది.
- భారత్‌లో ప్రతి సంవత్సరం 10.2 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. తర్వాతి స్థానాల్లో నైజీరియా, ఇండోనేషియా, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, రష్యా, బ్రెజిల్ ఉన్నాయి. అమెరికా 90, బ్రిటన్ 135వ స్థానంలో ఉన్నాయి.
- ఈ అధ్యయనం ప్రకారం ప్రపంచం మొత్తం మీద ఏటా 57 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యర్థాల్లో మూడింట రెండు వంతులు దక్షిణ భూగోళం నుంచి వస్తున్నట్లు అధ్యయనం తెలిపింది.
- నైజీరియాలోని లాగోస్ ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్న నగరంగా గుర్తించారు. ఈ జాబితాలో న్యూఢిల్లీ, లువాండా, అంగోలా, కరాచీ, ఈజిప్ట్‌లోని కైరో ప్లాస్టిక్ కాలుష్య కారకాల విడుదలలో అగ్రస్థానంలో ఉన్నాయి.

### శిల్పగురు అవార్డు

- కేంద్ర జౌళి శాఖ నిర్వహించే శిల్పగురు, జాతీయ చేతి వృత్తుల అవార్డు-2023 పోటీల్లో తోలుబొమ్మల కళాకారిణి దళవాయి శివమ్మ ఎంపికయ్యారు. ఆమె 'తోలుపై రూపొందించిన శ్రీకృష్ణ చరిత, ఏడు అడుగుల ఎత్తయిన విశ్వరూప హనుమాన్ కళాఖండాలు'కు 'శిల్పగురు అవార్డు' దక్కింది.
- దక్షిణ భారతదేశంలో ఈ పురస్కారానికి ఎంపికైన ఏకైక మహిళ ఆమె. శివమ్మ సత్యసాయి జిల్లా, ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందినవారు.

### అవార్డు వివరాలు

- కేంద్ర జౌళి (టెక్స్‌టైల్స్) మంత్రిత్వ శాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ (హస్తకళలు) అందించే భారతీయ హస్తకళల రంగంలో శిల్పగురు అత్యున్నత జాతీయ పురస్కారం.
- అసాధారణమైన క్రాఫ్ట్ వర్క్‌ని సృష్టించి, సంప్రదాయ భారతీయ హస్తకళల్లో అత్యున్నత స్థాయి నాణ్యత, నైపుణ్యాన్ని ప్రదర్శించి, వారి నైపుణ్యాలను తర్వాతి తరం కళాకారులకు అందించిన 10 మంది మాస్టర్ క్రాఫ్ట్‌పర్సన్‌లకు ఇది ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తున్నారు.
- ఈ అవార్డును మొదటిసారి 2002లో ప్రవేశపెట్టింది. ఇది 1965లో ప్రవేశపెట్టిన మాస్టర్ క్రాఫ్ట్‌లు, మాస్టర్ వీవర్లకు 'సంత్ కబీర్ అవార్డులు, 'జాతీయ హస్తకళల అవార్డు'తో పాటు అందిస్తారు.

### తెలుగు రాష్ట్రాల గ్రహీతలు

1. కోవా నానేశ్వర్- డోక్రా హస్తకళ- తెలంగాణ (2013)
2. ఖండే కుళ్లాయప్ప- తోలుబొమ్మలు- ఆంధ్రప్రదేశ్ (2015)
3. కె శివప్రసాద రెడ్డి-కళంకారి పెయింటింగ్- ఆంధ్రప్రదేశ్ (2015)
4. కొండ్ర గంగాధర్-స్టోన్ కార్వింగ్-ఆంధ్రప్రదేశ్ (2018)
5. వేలాయుధం శ్రీనివాసులు రెడ్డి-కళంకారి చేతి పెయింటింగ్-ఆంధ్రప్రదేశ్ (2019)

### తొలి న్యూక్లియర్ క్లాక్

- ప్రపంచంలో తొలి న్యూక్లియర్ క్లాక్ (అణు గడియారం)ను అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో బౌల్డర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్స్ అండ్ టెక్నాలజీకి చెందిన శాస్త్రవేత్తలు కలిసి అభివృద్ధి చేశారు.
- ఈ గడియారం ద్వారా అత్యంత కచ్చితత్వంతో సమయాన్ని గుర్తించవచ్చు. పరమాణువు కేంద్రకం నుంచి వచ్చే సిగ్నళ్ల ద్వారా ఈ గడియారం పని చేస్తుంది.
- భవిష్యత్తులో అటామిక్ గడియారాలను న్యూక్లియర్ గడియారాలు భర్తీ చేసే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

### ఏఐ గ్లోబల్ సమ్మిట్

- దేశంలో మొదటిసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అంశంపై హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ) వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్ ఆగస్టు 5, 6 తేదీల్లో రెండు రోజులు జరిగింది.

**థీమ్:** 'ప్రతి ఒక్కరికీ కృత్రిమ మేధస్సు (మేకింగ్ ఏఐ: వర్క్ ఫర్ ఎవ్రీవన్)'. ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి దాదాపు రెండు వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

- దేశంలో తెలంగాణను ఏఐలో సూపర్ పవర్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన వివిధ అంశాల్లో 21 ఒప్పందాలు కుదిరాయి. 'ఏఐ ఆధారిత తెలంగాణ' కోసం నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పలు విద్యాసంస్థలు, బడా సాంకేతిక సంస్థలు, అంకుర సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది.

### రైతులకు డిజిటల్ ఐడీలు

- దేశంలోని 11 కోట్ల మంది రైతులకు ఆధార్ తరహాలో డిజిటల్ ఐడీలు జారీచేయాలని కేంద్రం నిర్ణయించింది.
- రైతులను సాధికారులను చేసేందుకు వచ్చే మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఈ కార్డులను జారీచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అందజేసే సేవలు, పథకాలను క్రమబద్ధం చేసేందుకు డిజిటల్ ఐడీలను ఇవ్వనుంది.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆరు కోట్ల మందికి, వచ్చే ఆర్థిక సంవత్సరం మూడు కోట్ల మందికి, ఆ తర్వాత ఏడాది రెండు కోట్లమందికి డిజిటల్ ఐడీలను జారీచేయనున్నది.
- రైతుల భూమి రికార్డులు, వారి పశు సంపద, పంటల సాగు, వారికి లభించే సదుపాయాలకు ఐడీలను అనుసంధానం చేయనుంది.

### 5G స్మార్ట్‌ఫోన్ మార్కెట్

- కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 5G స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో చైనా మొదటి స్థానంలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 32% వాటాను కలిగి ఉండగా, భారత్ 13% వాటాతో రెండో అతిపెద్ద 5G స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా నిలిచింది. ఈ జాబితాలో 10% మార్కెట్ వాటాతో అమెరికా మూడో స్థానానికి పడిపోయింది.
- భారత్ 5G స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌ను షావోమీ, శామ్‌సంగ్, వివో వంటి బ్రాండ్లు అగ్రస్థానంలో నిలబెట్టాయి.
- బడ్జెట్ ధరల్లో 5G హ్యాండ్‌సెట్‌లు లభిస్తుండటంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ విభాగంలో అధిక వృద్ధిని సాధించాయి.

### జల్ సంచయ్ జన్ భాగీదారీ

- గుజరాత్‌లో 'జల్ సంచయ్ జన్ భాగీదారీ (జేఎస్-జేబీ)' కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. వర్షం నీటిని సంరక్షించేందుకు రాష్ట్రంలో 24,800 వాన నీటి సంరక్షణ నిర్మాణాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడతారు.
- భవిష్యత్తులో భూగర్భ జలాలను సంరక్షించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

### ఈ-గవర్నెన్స్ 2024

- మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పోషణ్ ట్రాకర్ కార్యక్రమానికి ఈ-గవర్నెన్స్ 2024 (పసిడి) జాతీయ పురస్కారం లభించింది.
- 0-6 సంవత్సరాలు గల పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సును నిర్ధారించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటూ మిషన్ పోషణ్ 2.0 దాని నెలవారీ వృద్ధి పర్యవేక్షణ చొరవ ద్వారా మిలియన్ల మంది యువత జీవితాల్లో మెరుగుదలను పర్యవేక్షించడంలో పురోగతిని సాధించింది పోషణ్ (న్యూట్రిషన్) ట్రాకర్.
- ప్రతి సంవత్సరం మార్చిలో పోషణ్ పక్వాడాను, సెప్టెంబర్ 1-30 వరకు పోషణ్ మాహ్ ద్వారా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తున్నారు. 2018 నుంచి ఇంతవరకు ఆరు పోషణ్ పక్వాడాలను, ఆరు పోషణ్ మాహ్‌లను నిర్వహించారు.

### 22వ వరుణ ఎక్సర్‌సైజ్

- ఫ్రాన్స్‌లోని టౌలాన్‌లో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 24 వరకు 22వ ఎడిషన్ భారత్-ఫ్రాన్స్ వరుణ నేవీ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నారు.
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ యుద్ధనౌక INS తబర్ మధ్యధరా సముద్రంలో విన్యాసాల్లో పాల్గొంది.
- భారత నావికాదళం తరఫున హెలికాప్టర్ LRMR ఎయిర్‌క్రాఫ్ట్ P8I ప్రాతినిధ్యం వహిస్తుంది. ఫ్రెంచ్ తరఫున FS ప్రోవెన్స్, సబ్‌మెరైన్ సఫ్రెన్, ఎయిర్‌క్రాఫ్ట్ F20, అట్లాంటిక్ 2, ఫైటర్స్ MB339, హెలికాప్టర్లు NH90, డౌఫిన్ పాల్గొంటున్నాయి.
- భారతదేశం-ఫ్రాన్స్ సంబంధాన్ని బలోపేతం చేయడానికి 2001లో ఈ ద్వైపాక్షిక వ్యాయామం వరుణ ప్రారంభమైంది.

### అగ్ని-4 మిసైల్

- ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ప్రయోగించిన అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతమైంది. దీంతో ఈ ప్రయోగం సాంకేతిక, నిర్వహణాపర లక్ష్యాలను అందుకుంది.
- దీన్ని డీఆర్డీవో (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) రూపొందించింది.
- అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ పరీక్ష విజయవంతమవడంతో ఈ మిసైల్లోని సాంకేతిక, నిర్వాహక వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. దేశానికి చెందిన న్యూక్లియర్ కమాండ్ అథారిటీ (ఎన్సీఏ) పరిధిలోని స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ (SFC) ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించారు.
- ఇంటర్మీడియట్ రేంజ్ అగ్ని-4తో లక్ష్య పరిధి మరింత పెరిగింది. దాదాపు 4వేల కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఇది ఛేదించగలదు.
- 20 మీటర్ల పొడవున్న ఈ క్షిపణికి వెయ్యి కేజీల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు.
- 2012లో తొలిసారి ఈ అగ్ని-4 మిసైల్‌ను ప్రయోగించారు. ఆ సమయంలో అది 20 నిమిషాల్లో 3 వేల కి.మీ. దూరంలోని లక్ష్యాన్ని ఛేదించింది. గతంలో అగ్ని-4 క్షిపణిని అగ్ని-2 ప్రైమ్ అని కూడా పిలిచేవారు.

### స్వచ్ఛ వాయు సర్వేక్షణ్-2024

- జైపూర్‌లో 'స్వచ్ఛమైన గాలి కోసం అంతర్జాతీయ దినోత్సవం' పై జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ వాయు సర్వేక్షణ్-2024కు కేంద్ర పర్యావరణ శాఖ 'జాతీయ పరిశుభ్ర వాయు నగరాల అవార్డులను (నేషనల్ క్లీన్ ఎయిర్ సిటీ అవార్డులు) ప్రకటించింది.

**కేటగిరీ-1:** 10 లక్షలకు మించి జనాభా ఉన్న నగరాల్లో సూరత్, జబల్‌పూర్, ఆగ్రా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

**కేటగిరీ-2:** 3 నుంచి 10 లక్షల జనాభా ఉన్న నగరాల్లో ఫిరోజాబాద్ (యూపీ), అమరావతి (మహారాష్ట్ర), ఝాన్సీ (యూపీ) అగ్రస్థానంలో ఉన్నాయి.

**కేటగిరీ 3:** మూడు లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న విభాగంలో రాయ్‌బరేలి (యూపీ), నల్లగొండ (తెలంగాణ), నలగర్ (హిమాచల్ ప్రదేశ్) తొలి మూడు స్థానాల్లో నిలిచి అవార్డులు కైవసం చేసుకున్నాయి.

### నేషనల్ క్లీన్ ఎయిర్ (ఎన్‌సీఏపీ) కార్యక్రమం

- 2024 నాటికి కాలుష్యాన్ని 20-30 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ (ఎన్‌సీఏపీ) కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత ఆ లక్ష్యాన్ని సవరిస్తూ 2026 నాటికి 40 శాతం సాధించాలని నిర్ణయించారు.

### యాగీ తుఫాన్

- చైనా, హాంకాంగ్, వియత్నాంలో యాగీ తుఫాన్ సంభవించింది. గత దశాబ్దంలో ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన టైఫూన్లలో ఇది ఒకటి.
- చైనాను తాకిన ఈ తుఫాన్‌తో 1949 నుంచి 2023 వరకు 106 తుఫానులు సంభవించాయి. వీటిలో తొమ్మిది మాత్రమే సూపర్ టైఫూన్‌లో చేర్చారు.
- వాయవ్య పసిఫిక్ మహాసముద్రం ప్రాంతంలో ఐదు ఉష్ణమండల తుఫానులకు యాగీ అనే పేరు పెట్టారు. ఈ పేరును జపాన్ సూచించింది, ఇది జపనీస్ పదం, 'యాగీ' అంటే మేక/goat అని అర్థం. జపనీస్‌లో Constellation Capricornus/మకర రాశిగా పలుకుతారు.

### 11వ శతాబ్ద శిలాశాసనాలు

- నల్లమల అడవుల్లో 11వ శతాబ్దం నాటి రెండు శిలాశాసనాలు (Inscriptions) నాగార్జునసాగర్ - శ్రీశైలం పులుల అభయారణ్యం ఆత్మకూరు అటవీ డివిజన్‌లోని ఇందిరేశ్వరం బీట్‌లో పెద్ద గుమ్మితం వద్ద లభించాయి.
- గుమ్మితం ఒక ప్రాచీన శైవ క్షేత్రం. కొండ వాగు ఒడ్డున ఈ క్షేత్రం ఉంది. ఈ క్షేత్ర ఆవరణలో పురాతన లిపి ఉన్న రెండు శిలా శాసనాలున్నాయి. 11వ శతాబ్దం కాలంలో ఉపయోగించిన తెలుగు లిపితో ఈ శాసనాలు ఉన్నాయి.
- కాకతీయ-విజయనగర పాలన మధ్య కాలంలోనివి (క్రీ.శ 11-12 శతాబ్దాలు) కావచ్చని చెబుతున్నారు. ఇవి ఎర్రయ్య అనే వ్యక్తి వేయించిన దాన శాసనాలు అని తెలుస్తుంది.


మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎస్‌బీఐలో...

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 1511
- పోస్టులు: స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ (డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్)
- విభాగాలు: సిస్టమ్స్, ఐటీ ఆర్కిటెక్ట్, ఐటీ, నెట్‌వర్కింగ్ ఆపరేషన్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 4
- వెబ్‌సైట్: https://sbi.co.in

### ఆర్మీ స్కూల్స్‌లో...

**దేశవ్యాప్తంగా ఉన్న 139 ఆర్మీ పబ్లిక్ స్కూళ్లలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: తర్వాత వెల్లడిస్తారు
- పోస్టులు: పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, ప్రైమరీ టీచర్
- సబ్జెక్టులు: బయాలజీ, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లిష్, జాగ్రఫీ, మ్యాథ్స్, ఫిజిక్స్ తదితరాలు
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 25
- వెబ్‌సైట్: https://awesindia.com

### ఐఎల్‌బీఎస్‌లో...

**ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బైలరీ సైన్సెస్ (ఐఎల్‌బీఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 81
- పోస్టులు: ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎగ్జిక్యూటివ్ నర్స్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ నర్స్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 10
- వెబ్‌సైట్: http://www.ilbs.in

### ఎన్ఐటీటీటీఆర్‌లో...

**చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 34
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, సెక్షన్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్, ఎంటీఎస్ తదితరాలు అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: https://www.nitttrc.ac.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# నాసిక్ ప్రాంతంలో గౌతమీపుత్ర శాతకర్ణి నిర్మించిన నగరం ?



గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

**సెప్టెంబర్ 11 తరువాయి**

**తెలంగాణ చారిత్రక పూర్వయుగం**

**25. ఆచార్య నాగార్జునుడి శిష్యుడైన ఆర్యదేవుడు రాసిన గ్రంథం కానిదేది?**
1) రత్నావళి రాజపరి కథ
2) చిత్తశుద్ధి ప్రకరణం
3) మాధ్యమిక బ్రహ్మఘట
4) చతుశ్శతక శాస్త్రకారిక

**26. శాతవాహనుల జన్మస్థలానికి సంబంధించి వివిధ పండితుల అభిప్రాయాలను జతపరచండి.**
ఎ. వాసుదేవ విష్ణు మిరాసి
1. కోటిలింగాల (తెలంగాణ)
బి. ఆచార్య పరబ్రహ్మ శాస్త్రి
2. బళ్లారి (కర్ణాటక)
సి. వి.ఎస్.సుక్తాంకర్
3. నాసిక్ (మహారాష్ట్ర)
డి. శ్రీనివాస అయ్యంగార్
4. విదర్భ (మహారాష్ట్ర)
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-4, బి-2, సి-3, డి-1
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**27. శాతవాహన రాజు హాలుడు గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. హాలుడు గాథాసప్తశతి అనే ప్రాకృత గ్రంథాన్ని రచించాడు
బి. ఇందులో 700ల శృంగార కవితలు ఉన్నాయి
సి. లీలావతి కావ్యంలో హాలుడు సప్త గోదావరి తీరంలో లీలావతిని వివాహం చేసుకున్నాడని ఉంది
డి. లీలావతి సింహళ రాకుమార్తె
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

**28. దక్కన్ ప్రాంతాన్ని పాలించిన క్షహరాట వంశం గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. క్షహరాట వంశ స్థాపకుడు భూమకుడు
బి. మాండసోర్ రాజధానిగా ఈ వంశం పాలించింది
సి. క్షహరాట రాజుల్లో గొప్పవాడు నహపాణుడు
డి. గ్రీకు గ్రంథాల్లో నహపాణుడిని మాంబరస్ అని పిలిచారు
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

**29. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1. మిథిక - శిల్పాలు
2. దస్సక - మత్స్యకారులు
3. సేలవధిక - రాళ్లు కొట్టేవారు
4. కశకర - ఆభరణాలు తయారుచేసేవారు

**30. శాతవాహనుల కాలంనాటి మత పరిస్థితులకు సంబంధించి సరికానివి గుర్తించండి.**
ఎ. శాతవాహన రాజులు అన్ని మతాలను గౌరవించారు
బి. అశోకుడి 13వ శిలాశాసనంలో ఆంధ్రులు వైదిక మతస్తులని ఉంది
సి. శాతవాహన కాలంలో దిగంబర జైనం ప్రసిద్ధి చెందింది
డి. శాతవాహనుల కాలంలో వైదిక మతం రాజాదరణ పొందింది
1) సి 2) బి
3) ఎ 4) డి

**31. శాతవాహనుల తొలిరాజు సిముకుడిని పురాణాలు వివిధ పేర్లతో ప్రస్తావిస్తున్నాయి. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) భాగవత పురాణం- శ్రీముఖుడు
2) మత్స్య పురాణం - శిశుక
3) వాయుపురాణం - సింధుక
4) విష్ణు పురాణం - బలి పుచ్ఛక

**32. కింది వాటిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.**
1) గుణాఢ్య - బృహత్కథ
2) నాగానిక - ఎల్లోరా శాసనం
3) హాలుడు - గాథా సప్తశతి
4) బాలశ్రీ - నాసిక్ శాసనం

**33. కింది వాటిని జతపరచండి.**
ఎ. అలంపూర్ 1. బౌద్ధ చైత్యం
బి. నేలకొండపల్లి 2. జైన కేంద్రం
సి. కన్హేరి 3. హిందూ దేవాలయం
డి. కొలనుపాక 4. బౌద్ధ స్థూపం
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**34. ఎటువంటి శాసన ఆధారాలు, నాణేల ఆధారాలు లేకుండా కేవలం పురాణాల్లో మాత్రమే ప్రస్తావించిన శాతవాహన రాజులను గుర్తించండి.**
ఎ. చకోర శాతకర్ణి బి. సుందర శాతకర్ణి
సి. మేఘ స్వామి డి. పురంధ్ర సేన
ఇ. కృష్ణ ఎఫ్. మండుక
1) ఎ, బి, సి 2) డి, ఇ, ఎఫ్
3) సి, డి, ఇ 4) పైవారందరూ

**35. ప్రాచీన భారతదేశ చరిత్రలో ప్రాకృత భాష దాని మాండలికాలకు సంబంధించి కింది వాటిని సరిగా జతపరచండి.**
ఎ. పైశాచి మాండలికం
1. శాతవాహనుల శాసనాలు
బి. అర్ధ మాగధి మాండలికం
2. గుణాఢ్యుడి బృహత్కథ
సి. మాగధి మాండలికం
3. జైనుల 12 అంగాలు
డి. మహారాష్ట్ర మాండలికం
4. అశోకుడి శాసనాలు
1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**36. శాతవాహన రాజుల్లో గొప్పవాడైన గౌతమీపుత్ర శాతకర్ణి గురించి కింది వాటిలో సరికానివి గుర్తించండి.**
ఎ. అమరావతిలో మూడు దాన శాసనాలు వేశాడు. వీటిలో తల్లి గౌతమిబాలశ్రీ, కుమారుడు వాసిష్ఠీపుత్ర పులోమావి ప్రస్తావనలు ఉన్నాయి
బి. నాసిక్ ప్రాంతంలో గౌతమీపుత్ర శాతకర్ణి బేస కటకం అనే నగరాన్ని నిర్మించాడు
సి. ఇతని నాణేలపై ఏనుగు, గుర్రం, చెట్లు, ఉజ్జయిని చిహ్నం వివిధ అంతస్థుల్లో నిర్మించిన బౌద్ధ చైత్యాలు లభించాయి
డి. ఇతని నాణేలు కొండాపూర్, పెద్దబంకూరు, నెవాస, అమరావతి, చేబ్రోలు ప్రాంతాల్లో లభించాయి
1) ఎ 2) బి
3) సి 4) డి

**37. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ. రాజరాజ అనే బిరుదును తీసుకున్న తొలిదక్షిణ భారతదేశ రాజు గౌతమీపుత్ర శాతకర్ణి
బి. రుద్రదమనుడి జునాగఢ్ శాసనం ప్రకారం దక్షిణ ప్రజాపతి అనే బిరుదు ఉన్న రాజు వాసిష్ఠీపుత్ర శివశ్రీ శాతకర్ణి
సి. తెరచాప కలిగిన నౌక బొమ్మలను తన నాణేలపై ముద్రించిన శాతవాహన రాజు గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి
డి. గౌతమి బాలశ్రీ వేసిన నాసిక్ శాసనం ప్రకారం దక్షిణ పదేశ్వరుడు, నవనగర స్వామి అనే బిరుదులు ఉన్న రాజు వాసిష్ఠీపుత్ర పులోమావి
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

**38. శాతవాహనుల పతనానంతరం దక్కన్ ప్రాంతాన్ని పాలించిన రాజవంశాలు, వారి రాజధానులను జతపరచండి.**
ఎ. అభిరులు 1. బనవాసి
బి. ఇక్ష్వాకులు 2. నాసిక్
సి. కురరాజ్యం 3. కొల్హాపూర్
డి. చూటులు 4. విజయపురి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**39. శాతవాహనుల కాలంలో పట్టణాలను పాలించిన నిగమ సభలను ప్రస్తావిస్తున్న శాసనం ఏది?**
1) నాగార్జునకొండ శాసనం
2) అద్దంకి శాసనం
3) మ్యాకధోని శాసనం
4) భట్టిప్రోలు శాసనం

**40. శాతవాహన రాజులు వారి ప్రాముఖ్యతలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. కవిరాజు 1. హాలుడు
బి. గొప్పరాజు 2. చిముకుడు
సి. తొలిరాజు 3. మూడో పులోమావి
డి. చివరి రాజు 4. గౌతమీపుత్ర శాతకర్ణి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-4, సి-2, డి-3

**41. జునాగఢ్ శాసనం గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఇది గుప్తుల కాలంలో నిర్మించిన సుదర్శన తటాకం గురించి ప్రస్తావిస్తుంది
బి. శకరాజైన రుద్రదమనుడు ఈ శాసనాన్ని వేశారు
సి. ఇది భారతదేశంలోనే తొలి సంస్కృత శాసనం
డి. ఇది చంద్రగుప్త మౌర్యుడు, అశోక చక్రవర్తులను ప్రస్తావిస్తుంది
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) బి, సి, డి

**42. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
ఎ. నహపాణుడి శాసనాలు నాసిక్, కన్హేరి ప్రాంతాల్లో లభ్యమయ్యాయి
బి. నాసిక్ శాసనంలో గౌతమీపుత్ర శాతకర్ణి క్షహరాట వంశాన్ని నిర్మూలించాడని పేర్కొన్నారు
సి. పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ గ్రంథంలో నహపాణుడు వాణిజ్య నౌకలను అడ్డుకున్నాడనే ప్రస్తావన ఉంది
డి. అమరావతిలో నహపాణుడి వెండి నాణేలపై గౌతమీపుత్ర శాతకర్ణి పేరు ముద్రించిన నాణేలు బయటపడ్డాయి
1) ఎ 2) బి
3) సి 4) డి

**43. శాతవాహనుల కాలంలోని ముఖ్యమైన కులాలు వారి వృత్తులను జతపరచండి.**
ఎ. వార్ధిక 1. గంపలు, బుట్టలు తయారుచేసేవారు
బి. వత్సకార 2. కుండలు తయారుచేసేవారు
సి. తేలిక 3. వడ్రంగులు
డి. కులల 4. నూనెలు తయారుచేసేవారు
1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-4, సి-3, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**44. శాతవాహనుల సామాజిక వ్యవస్థ గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. శాతవాహనుల కాలంలో బ్రాహ్మణుల ఆధిపత్యం కనిపించదు
బి. సమాజంలో అనులోమ, ప్రతిలోమ వివాహాలు ఉండేవి
సి. శాతవాహనుల న్యాయవ్యవస్థకు ఆపస్తంభస్మృతి మూలం
డి. శాతవాహనుల కాలంలో అంటరానితనం ఉన్నట్లు ఆధారాలు లేవు
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవన్నీ సరైనవే

**45. శాతవాహనుల కాలంలో ఉన్న వృత్తులకు సంబంధించి సరైనవి గుర్తించండి.**
ఎ. మాలకార అంటే పూలమాలలు చేసేవారు
బి. గోలిక అంటే పశుకాపరులు
సి. గంధిక అంటే సుగంధపరిమళాలు తయారు చేసేవారు
డి. నైషధ అంటే బుట్టలు అల్లేవారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) బి, ఎ, బి

**46. శాతవాహనుల కాలంలో ఉన్న నీటి పారుదల సౌకర్యాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. తగడ 1. తూములు
బి. నిద్దమన 2. చెరువులు
సి. ఉపాద 3. పంట కాలువలు
డి. కుల్య 4. బావులు
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**47. శాతవాహనుల శిల్పాలకు సంబంధించి సరైన ప్రాంతాలను జతపరచండి.**
ఎ. కాంస్యంతో చేసిన బుద్ధుడి విగ్రహం
1. ధూళికట్ట
బి. నాగము చిలిందుడి శిల్పం
2. నెమలిపురం
సి. చతుర్ముఖ లింగం
3. నేలకొండపల్లి
డి. వైష్ణవ ఫలకం
4. అమరావతి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 25.1 | 26.4 | 27.4 | 28.4 |
| 29.4 | 30.2 | 31.1 | 32.2 |
| 33.3 | 34.4 | 35.1 | 36.1 |
| 37.4 | 38.2 | 39.4 | 40.4 |
| 41.4 | 42.4 | 43.1 | 44.4 |
| 45.3 | 46.4 | 47.3 | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్
